
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 10 మార్చి 2026

# ఆర్డీటి ని రక్షిద్దాం... అనంత ను కాపాడుదాం


- ఎఫ్ సి ఆర్ ఎ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరుద్దరణ చేయాలి
- ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయ కర్త, వై.విశ్వేశ్వర్ రెడ్డి



రవకొండ, మార్చి 9 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం కేంద్రంలోని సేవ్ ఆర్డిటి కార్యక్రమాన్ని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త ఆధ్వర్యంలో సోమవారం రోజున వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ కు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. బడుగు బలహీన వర్గాలు గిరిజనుల అభివృద్ధి కోసం ఉచిత ఇళ్లు, వైద్యం, విద్య, వ్యవసాయం అన్ని సదుపాయాలను అందించి అనంతపురం జిల్లాను ఆదుకోవడం జరిగిందని...మాటలు చెప్పే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అంటారు. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా పేదల సేవే పరమావధిగా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్(ఆర్‌డీటీ) పని చేసిందని గుర్తు చేశారు. ఆర్ డి టి కేవలం పేదల అభివృద్ధి కోసం నిరంతరం సేవలను అందించి ప్రజల యొక్క జీవన పరిస్థితులు మార్చేసిందని ఈ క్రమంలో ప్రధానంగా నిరుపేదల కోసం ఆర్థికంగా అత్యంత వెనుకబడిన అటవీ ప్రాంతం లో నివశించే ఆదివాసీలయిన చెంచు గిరిజనులకు అండదండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా వారి జీవనోపాధి పెంపొందించే మార్గాలు, ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలను ఎప్పటికప్పు డు తెలియజేస్తూ వారి లో చైతన్యం నింపిందన్నారు. ప్రతి గ్రామంలో నిరుపేదలను చైతన్యవంతులను చేస్తున్నారు. వారు నివసించే స్థలాలకు ప్రభుత్వ అధికారులతో నివేశన పట్టాలను మంజూరు చేయించి, పక్కాగా ఉచిత గృహాలను నిర్మించి లబ్ధిదారులకు అప్పగిస్తున్నారు. గిరిజన మహిళలతో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి మేకలు, గొర్రెలు, పాడి గేదెలు, రాయితీపై రుణాలు అందజేసి జీవనోఫాదులు పెంపొదిస్తున్నారు. అంతేగాక గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటుతో మహిళలను చైతన్యవంతం చేసి వారి యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చేసిందని వ్యవసాయం చేసుకునే గిరిజన రైతులకు వ్యవసాయానికి, విత్తనాలు, ఎరువులు అందించే రైతులను ఆదుకోవడం జరిగిందని. ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి గర్భిణులు, బాలింతలకు, క్షయ రోగులకు పౌష్టికాహారం అందజేస్తున్నారు. బాగా చదివే పేద విద్యార్థులకు పూర్తిగా సొంత ఖర్చు తో ఉన్నత విద్యను అందిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. స్పెయిన్ దేశం నుంచి 1969లో భారతదేశం సంస్కృతి సంప్రదాయాలను చూడాలని వచ్చిన ఫాదర్ పెర్రర్ పేదలను చూసి చలించి నిరుపేదల కోసం సుదీర్ఘంగా 50 సంవత్సరాలపాటు అంతలో ఆర్డిటి సేవలను ప్రజలకు ఉచిత సేవలను అందించిందని సమాజ సేవే లక్ష్యంగా పని చేయడం ఆరంభించారు. అనంతరపురం జిల్లాలో ఆర్‌డీటీ సంస్థను ఏర్పాటు చేసి పేదలకు తోడ్పాటు నందించారని, అనంతరం ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆయన కుమారుడు మాంచో ఫెర్రర్ కూడా సేవలను పలు జిల్లాలకు విస్తరింప చేసినట్లు . మున్ముందు మెరుగైన ఉన్నత వైద్యం అందించేందుకు సూపర్ స్పెషాలిటి వైద్యశాల నిర్మించనున్నట్లు వివరించారు. ఇన్ని సేవలందిస్తున్న ఆర్డిటిని ఎఫ్ సి ఆర్ ఏ రెవల్ అవ్వకుండా ఆపడం చాలా దుర్మార్గమని ఉరవకొండ సమన్వయకర్త వై .విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సేవ్ ఆర్డిటి కార్యక్రమా ధర్నాకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు సిపిఐ, సిపిఎం, బీఎస్పీ, ప్రతిపక్ష పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ,ప్రతిపక్ష పార్టీలు, హాజరై విజయవంతం చేశారు

## సర్పంచులకు ఎమ్మెల్సీల ఎన్నికకు ఓటు హక్కు కావాలి సర్పంచ్ హనుమంతరెడ్డి



కూడేరు, మార్చి 9 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని పి.నారాయణపురం గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ సర్పంచ్ హనుమంత రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నిక కు సర్పంచులకు కూడా అవకాశం కల్పించాలన్నారు. సర్పంచులకు బలమైన మరియు అధికారికంగా గుర్తింపు పొందిన సంఘాలు లేకపోవడం వల్ల వారి గొంతు ప్రభుత్వాలకు సరిగ్గా వినబడటం లేదు. ఉద్యోగ సంఘాలకు ఉన్నట్లుగా సర్పంచులకు ఒక పటిష్టమైన వ్యవస్థ లేకపోవడం పెద్ద లోటని

నిజమైన స్వతంత్ర భావాలు: సర్పంచ్ అనే వ్యక్తి గ్రామంలో అందరితో కలిసి ఉండాలి. రాజకీయ పార్టీలు మారినా, నిధులు వచ్చినా రాకపోయినా, గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా మొదట తలుపు తట్టేది సర్పంచ్ ఇంటినే. అందుకే వారికి పార్టీల కంటే గ్రామ ప్రయోజనాలే ముఖ్యం.

వ్యక్తిగత త్యాగాలు: చాలా గ్రామాల్లో సర్పంచులు తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టి మరీ పనులు చేస్తుంటారు. అయినా వారికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లాంటి కనీస గుర్తింపు లేకపోవడం విచారకరం.

అధికార వికేంద్రీకరణ: రాజ్యాంగంలోని 73వ సవరణ ప్రకారం గ్రామ పంచాయతీలకు పూర్తి అధికారాలు ఇవ్వాలి. కానీ, ప్రాక్టికల్‌గా చూస్తే సర్పంచులు కేవలం సంతకాలకే పరిమితం అవుతున్నారు, నిధుల కోసం పై స్థాయి నాయకులపై ఆధారపడాల్సి వస్తోంది.

సర్పంచులకు అధికారిక గుర్తింపు ఉన్న సంఘం ఉండి, వారికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పిస్తే, రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి చేసే వారికి ఒక గొప్ప వేదిక లభిస్తుంది.

గ్రామ స్థాయిలో ఇలాంటి మార్పుల గురించి ప్రభుత్వాలు ఇప్పటికైనా సర్పంచుల పాత్రను గుర్తించి, వారికి తగిన గౌరవం మరియు హక్కులు కల్పించాలని సర్పంచ్ హనుమంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## గత ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని.. 20నెలల్లోనే చేసి చూపించాం

- ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీదే.. ఎమ్మెల్యే పరిటాల సునీత
- పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సునీత సమావేశం
- 66మందికి, రూ58లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన సునీత
- మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల సాయం





అనంతపురం, మార్చి 9 (అనంత ప్రభ)

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో చేయని ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ 20నెలల్లోనే చేసి చూపించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె రాప్తాడు నియోజకవర్గ నాయకులు–కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీల నియామకం గురించి చర్చించారు. పార్టీ కోసం పని చేస్తున్న వారికి కచ్చితంగా కమిటీల్లో ప్రధాన్యత ఉంటుందని ఎమెల్యే సునీత స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రోడ్లు, డ్రైనేజీలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని.. సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందించామన్నారు. వీటిన్నింటి గురించి మై టిడిపి యాప్ ద్వారా ప్రజలకు వివరించడంతో పాటు... నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాలను అప్లోడ్ చేయాలని సూచించారు. దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు, వ్యక్తిగత సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే సోషల్ మీడియా ద్వారా కూడా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి ప్రచారం చేయాలన్నారు...

66మందికి, రూ58లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒక ప్రమాదభీమా 5లక్షలు చెక్కు పంపిణీ

రాప్తాడు నియోజకవర్గంలోని పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మె-ుత్తం 6మండలాలకు చెందిన 66మంది లబ్ధిదారులకు 58లక్షల రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. అలాగే ఇటీవల రామగిరి మండలం పెద్ద కొండాపురం గ్రామానికి చెందిన గాదికుంట బాబు మరణించగా.. ఆయన కుటుంబానికి పార్టీ నుంచి ఐదు లక్షల ప్రమాద బీమా అందింది. బాబుకు టీడీపీ సభ్యత్వం ఉండటంతో 5లక్షల బీమా అందించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేయగా.. పార్టీ కార్యాలయం నుంచి ఇన్సూరెన్స్ మంజూరు పత్రం పంపారు. దానిని బాబు కుటుంబసభ్యులకు అందజేశారు. సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, బాబు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కార్యకర్తల గురించి వారి కుటుంబసభ్యుల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ టీడీపీ అన్నారు. అందుకే కేవలం వంద రూపాయల సభ్యత్వంతో 5లక్షల వరకు బీమా అందిస్తోందన్నారు. ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే వారి పిల్లల చదువులు కూడా పార్టీ చూసుకునే విధంగా చొరవ తీసుకుంటున్నారన్నారు. మరోవైపు ఎన్టీఆర్ వైద్య సేవలు అందక.. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా సాయం అందించినట్టు చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడుతున్న నారా లోకేష్ కు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీల్లో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి - సమగ్రశిక్ష ఏపీసీ టి.శైలజ

అనంతపురం, మార్చి 9 (అనంత ప్రభ)

అనంతపురము జిల్లా లోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయా (కేజీబీవీ) ల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈనెల 12 నుంచి ఏప్రిల్ 1 వరకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ నోటిఫికేషన్ లో భాగంగా ప్రతి యొక్క కే.జీ.బి.వి నందు 6 వ తరగతికి 40 సీట్లు మరియు ఇంటర్ మొదటి సంవత్సరంలో 40 సీట్ల చొప్పున అడ్మిషన్లు కల్పించడం కొరకు దరఖాస్తులు ఆహ్వానించడమైనది. అంతేకాకుండా 7,8,9,10 తరగతి వరకు మరియు ఇంటర్ రెండవ సంవత్సరంలో ప్రస్తుతం ఖాళీ ఉన్న సీట్ల భర్తీకి ఏప్రిల్ 1 వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరించబడతాయి. ఆఫ్ లైన్ ద్వారా అందజేయు దరఖాస్తులు స్వీకరించబడవు. https://apkgbv.apcfss.in వెబ్ సైట్ ద్వారా అప్లికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడతాయి. ఎంపికైన విద్యార్థుల జాబితా ఏప్రిల్ 13 న విడుదల చేయబడుతుంది. ఏప్రిల్ 13 నుండి 17 వరకు సంబంధిత కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలలో విద్యార్థినుల ధ్రువపత్రాలను పరిశీలించి తరగతుల వారిగా సీట్లు కేటాయించబడునని శ్రీమతి.టి.శైలజ, అదనపు పథక సమన్వయకర్త, సమగ్ర శిక్ష, అనంతపురము గారు తెలియజేసారు

## యాడికి పీహెచ్‌సీలో పీఎంఎస్ఎంఏ కార్యక్రమం





యాడికి, మార్చి 9 (అనంత ప్రభ)

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆదేశాల మేరకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన హైరిస్క్ గర్భిణీలకు పీహెచ్‌సీలో రక్త పరీక్షలు సహా అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి డాక్టర్లు గర్భవతుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రతి గర్భిణీ తన అంచనా ప్రసవ తేదీ కంటే ఒక వారం ముందుగానే ప్రభుత్వ ఆసుపత్రులకు కాన్పుల కోసం 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గర్భిణీలు ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు.హిమోగ్లోబిన్ స్థాయి తక్కువగా ఉన్న గర్భిణీలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు తీసుకోవాలని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భిణీలకు ప్రముఖ పారిశ్రామికవేత్త రాయలచెరువు రమణారెడ్డి ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ జుబేదా, పీహెచ్ఎన్ శోభకుమారి, మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎంలు,ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హెచ్‌పీవీ టీకాల కార్యక్రమంలో పాల్గొన్న హరీష్ బాబు



ధర్మవరం, మార్చి 9 (అనంత ప్రభ)

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు సోమవారం ధర్మవరం పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో హెచ్‌పీవీ (హ్యూం) టీకాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొని టీకాల ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ (హ్యూం) టీకాలు వేయడం ద్వారా భవిష్యత్తులో సంభవించే గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందుగానే నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ఆరోగ్య కార్యక్రమం ద్వారా బాలికలకు రక్షణ కల్పించడం మాత్రమే కాకుండా, సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా బాలికల భవిష్యత్ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వివరించారు. కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం హరీష్ బాబు అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది మరియు ఆరోగ్య కార్యకర్తలతో మాట్లాడి టీకాల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నదా అనే అంశంపై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమం మరింత సమర్థవంతంగా జరిగేలా అవసరమైన సూచనలు కూడా చేశారు. అలాగే తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలు మరియు టీకా కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించడం ద్వారా సమాజం ఆరోగ్యవంతంగా మారుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, యుపి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, ఆరోగ్య సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి క్యాథలిన్ రోని జన్మదినం సందర్భంగా అన్నదానం



యాడికి, మార్చి 9 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలో మానవత్వాన్ని ప్రతిబింబించే విధంగా చిన్నారి క్యాథలిన్ రోని జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. సోమవారం యాడికిలోని ప్రధాన కూడలిలో ఆగాపే ఆశ్రమ వ్యవస్థాపకులు బత్తల ప్రసాద్ తన కుమార్తె క్యాథలిన్ రోని జన్మదినాన్ని పురస్కరించుకుని వందలాది మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ హాజరై చిన్నారి క్యాథలిన్ రోని చేతుల మీదుగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆగాపే ఆశ్రమంలో కూడా పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించి సుమారు 700 మందికి భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా చిన్నారి పుట్టినరోజును సేవా కార్యక్రమంతో జరుపుకోవడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు. సమాజంలో సేవా భావం పెంపొందేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఎమిమా, కెన్నిత్, పాస్టర్లు సంపత్ బాబు,జాన్ సుధాకర్, అనిల్ జాషువా,చార్లెస్, స్టీఫెన్ పాల్, వాసు అనిల్ కాంత్, కాలేబ్, మిత్రబృందం ఆదిత్య పవన్, ప్రెస్ శీనా, శర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ఐసీడీఎస్ సిబ్బంది ప్రతిజ్ఞ



యాడికి, మార్చి 9 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద సోమవారం మహిళల హక్కుల పరిరక్షణ, మహిళా సాధికారతపై అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ సూపర్వైజర్లు విజయకుమారి, శంషాద్ బేగం ఆధ్వర్యంలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలు మానవహారంగా నిలబడి మహిళల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై సమాజంలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి, గీత, శివకుమార్, రవణకుమారి, రాజేశ్వరి, సరస్వతి, లక్ష్మీనారాయణమ్మ,చెన్నమ్మ, లక్ష్మీదేవి, ఆదిలక్ష్మి, జీనత్, కుసుమ, భాగ్యరాజు, పార్వతి, శివపార్వతి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మంపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు
## పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం, మార్చి 9 (అనంత ప్రభ)
శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తలారి రంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.




ఈ సందర్భంగా ఆయన మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని, ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం తలారి రంగయ్య మాట్లాడుతూ..

రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని, ఇఫ్తార్ విందులు సోదరభావాన్ని, మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు.
ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం తమ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎంఎస్ హనుమంతరాయుడు, ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, స్థానిక వైఎస్ఆర్సిపి ముత్యాలప్ప,ఇమామ్ వలీ,రవి కుమార్,చాంద్ బాషా,రోజా వలీ, ఇబ్రహీం విరుపాక్షి, టైలర్ వన్నూరు స్వామి, వీరాంజినేయులు, సుధాకర్,గంగాధర్
కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు




## అమ్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు భోజనాలు

కూడేరు, మార్చి 9 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు అమ్మ హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతినెల 9వ తేదీన చెకప్ ల కోసం వస్తున్న గర్భిణీ స్త్రీలకు భోజనాలు పెట్టాలి అని నిర్ణయించుకోవడం జరిగింది. అందులో భాగంగానే సోమవారం రోజు న బోజనాలు పెట్టించిన ఫోటో గ్రాఫర్స్ యూనియన్ సభ్యులు కూడేరు స్టూడియో నాని, సురేష్, నరసింహులు అనంతపురం వారు బోజనాలు పెట్టించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఈ సర్వే డిప్యూటీ తహశీల్దారు దబ్బర ప్రసాద్ , డాక్టర్ ఉషారాణి , మరియు మరియు ఆశ వర్కర్స్ హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది మరియు అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిరీ సర్వే డిప్యూటీ ప్రసాద్ మాట్లాడుతూ మీరు చేసే ఈ మంచి కార్యక్రమంలో భాగం పంచుకోవాలనే ఉద్దేశ్యంతో ఈరోజు అతిథులుగా రావడం జరిగిందని ఇక ముందుకి



కూడా సహాయ సహకారాలు చేస్తాను అని తెలియజేయడం జరిగిందని రీ సర్వే డిటి కి సంస్థవారు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. అనంతరం ఫోటో గ్రాఫర్స్ యూనియన్ వాళ్ళు మాట్లాడుతూ మీరు చాలా మంచి కార్యక్రమం చేపట్టారని మీ సంస్థకు ఎప్పుడు ఏమి సహాయ సహకారాలు కావాలన్న మేము తోడుగా ఉంటామని చెప్పడం జరిగింది. అలాగే సంస్థ సభ్యులు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించినందుకు చాలా రుణపడి ఉంటామని వారు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## పి. నారాయణపురం గ్రేడ్-1 గ్రామ పంచాయతీగా గుర్తింపు

కూడేరు, మార్చి 9 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని పి.నారాయణపురం గ్రామపంచాయతీ పునర్వర్గీకరణలో భాగంగా గ్రేడ్-1 పంచాయతీగా గుర్తింపు పొందినట్లు గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ పరిపాలనను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్.21 09-03-2026 ప్రకారం గ్రామ పంచాయతీలను జనాభా, ఆదాయం మరియు భౌగోళిక పరిస్థితులను ఆధారంగా తీసుకొని పునర్వర్గీకరించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం గ్రామ పంచాయతీలను రూర్బన్, గ్రేడ్-1, గ్రేడ్- 2 , గ్రేడ్ -3 అనే నాలుగు కేటగిరీలుగా విభజించారు. అనంతపురం జిల్లాలో మొత్తం 577 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో 12 రూర్బన్, 127 గ్రేడ్ -×, 158 గ్రేడ్ -2, 280 గ్రేడ్-3 గ్రామ పంచాయతీలుగా వర్గీకరించారు. కూడేరు మండలంలోని పి. నారాయణపురం గ్రామ పంచాయతీ ఈ కొత్త వర్గీకరణలో గ్రేడ్ -× గ్రామ పంచాయతీగా గుర్తింపు పొందింది. ఈ నిర్ణయం గ్రామ అభివృద్ధికి




మరింత అవకాశాలను తీసుకువస్తుందని స్థానికులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా పి.నారాయణపురం గ్రామ సర్పంచ్ కుమ్మతి హనుమంత రెడ్డి మాట్లాడుతూ, "మా గ్రామ పంచాయతీ గ్రేడ్ -1 గా గుర్తింపు పొందడం గ్రామ ప్రజలందరికీ గర్వించదగ్గ విషయమని సర్పంచ్ హనుమంత రెడ్డి అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా గ్రామ అభివృద్ధి పనులు, పరిపాలన మరింత సమర్థవంతంగా అమలు కావడానికి అవకాశం ఉంటుంది. గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి ప్రజల సహకారంతో పనిచేస్తాము" అని తెలిపారు. ఈ ఉత్తర్వుల అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది

## గ్యాస్ ధరలు తగ్గించాలి - యుద్ధం వద్దు, శాంతి ముద్దు : సిపిఎం నిరసన

కర్నూల్, మార్చి 9 (అనంత ప్రభ)
సామాన్య ప్రజలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని శ్రీనివాస భవన్ సర్కిల్ వద్ద గ్యాస్ సిలిండర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశులు, సీనియర్ నాయకులు ఈరన్న మాట్లాడుతూ అమెరికా ప్రోత్సాహంతో జరుగుతున్న యుద్ధాల కారణంగా గ్యాస్ ధరలు భారీగా పెరిగాయని తెలిపారు. ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా చేస్తున్న దాడులను ఖండిస్తూ అమాయక ప్రజలు, చిన్నపిల్లలు, పాఠశాలలు, ఆసుపత్రులు, నివాస ప్రాంతాలపై దాడులు జరగడం దుర్మార్గమని అన్నారు.
యుద్ధాల ప్రభావంతో వంటగ్యాస్ ధర రూ.60, కమర్షియల్ గ్యాస్ ధర రూ.114 వరకు పెరిగిందని పేర్కొంటూ వెంటనే ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుద్ధాన్ని ఆపేందుకు



భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, ఇరాన్ వంటి దేశాలతో భారతదేశానికి ఉన్న సంబంధాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సరైన వైఖరి అవలంబించాలని కోరారు. గ్యాస్ ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలతో పాటు చిన్న వ్యాపారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, నాయకులు గోపాల్, తిప్పన్న, పాండు, వీరేష్, వెంకటేశులు, ముని, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ పోస్ట్ కార్డు ఉద్యమం

ఆదోని, మార్చి 9 (అనంత ప్రభ)
సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి హాస్టళ్లలోని సమస్యలను వివరించే విధంగా విద్యార్థులు పోస్ట్ కార్డులు రాసి రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించారు. అనంతరం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి పరిపాలనాధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధరలు పెరిగిన ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మెస్ మరియు కాస్మోటిక్ ఛార్జీలను కనీసం రూ.3000కు పెంచాలని డిమాండ్ చేశారు. సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సంక్షేమ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, వాచ్‌మన్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని పేర్కొన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు



చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కోరారు. ప్రతి సంవత్సరం హాస్టళ్ల అభివృద్ధి మరియు మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కూడా డిమాండ్ చేశారు.
మహిళా విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళా హాస్టళ్లలో ప్రతి నెల సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ

ఆదోని, మార్చి 9 (అనంత ప్రభ)
ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు ఆర్.ఆర్ లేబర్ కాలనీలో మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ హాజరై కేక్ కట్ చేసి మహిళలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.
ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధికి పలు పథకాలు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.
మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి రాణించాలని, ముఖ్యంగా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలని ఆమె పిలుపునిచ్చారు.



మహిళలు రాజకీయాల్లోకి వచ్చినప్పుడే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని ఆమె పేర్కొన్నారు.
ఆర్.ఆర్ లేబర్ కాలనీ తనకు పుట్టింటితో సమానమని, అందుకే ప్రతి కార్యక్రమాన్ని అక్కడి గణపతి ఆలయంలో పూజలు నిర్వహించి ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని లలితమ్మ గుర్తు చేసుకున్నారు. లేబర్ కాలనీకి రావడం తనకు పుట్టింటికి వచ్చినంత ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు

## శ్రీశ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



- శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవ ఆహ్వానం
- గ్రామ పెద్దల సమక్షంలో రథోత్సవ ముహూర్తం ఖరారు

కూడేరు, మార్ మార్చి 9 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నందు గ్రామ పెద్దల సమక్షంలో శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవం ఆహ్వాన పత్రిక పై సమావేశం నిర్వహించారు. శ్రీరామనవమి 27-3-2026 నుండి శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు ప్రారంభమవుతాయని అప్పటినుండి 4-4-2026 వరకు నిత్యం ప్రత్యేక పూజలు జరుగుతాయని గ్రామ పెద్దలు సమక్షంలో శివ స్వామి తెలియజేశా

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో
## తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు కేబి.మఱ్రి స్వామి



కూడేరు, మార్చి 9 (అనంత ప్రభ)
కూడేరు మండలం తహశీల్దారు కార్యాలయం నందు సోమవారం రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు కేబి.మఱ్రి స్వామి పాల్గొన్నారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైతుల నుండి వస్తున్నా అర్జీ పై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత తొందరగా అర్జీలను పరిశీలించి అర్హత మేరకు సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ తహశీల్దారును కోరారు.

## గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలి
## తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం




శింగనమల, మార్చి 9 (అనంత ప్రభ)
గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి డిమాండ్ చేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వైకాపా, దళిత ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రెండేళ్లు అవుతున్న గ్రామాల్లో అర్హులైన పేదలకు కొత్త పింఛన్లు మంజూరు చేయడం లేదన్నారు. మూడు సెంట్లు ఇంటి స్థలం పేదలకు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. నాలుగు లక్షలతో పక్క ఇల్లు నిర్మాణం ఎప్పుడూ ప్రారంభిస్తారని నిలదీశారు. శివారు కాలనీలో మురుగు, వీధి దీపాలు సమస్యలు కూడా ఎక్కువగా ఉన్నాయనీ సమస్యలు పరిష్కారంపై దృష్టి పెట్టలేదని చెప్పారు. ఇసుక, ఎర్ర మట్టి దోపిడి కొనసాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు పురస్కరించుకుంటే దశలవారీగా ఆందోళనలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## మూడోసారి టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమ్ ఇండియాకు జేజేలు




కర్నూల్, మార్చి 9 (అనంత ప్రభ)
టీ20 క్రికెట్ ప్రపంచకప్‌ను మూడోసారి కైవసం చేసుకున్న టీమ్ ఇండియాకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ హర్షం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం సాధించి మూడోసారి టైటిల్ గెలవడం దేశానికి గర్వకారణమన్నారు.
ఈ విజయంతో టీమ్ ఇండియా క్రికెట్ చరిత్రలో మరో స్వర్ణ అధ్యాయాన్ని నమోదు చేసిందని, ప్రపంచానికి భారత జట్టు ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. క్రికెట్ అభిమానులందరికీ ఇది చిరస్మరణీయమైన రోజుగా నిలుస్తుందని ఆయన అన్నారు.

